నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

'ఉపాధి' పనితీరు ఆడిట్ ఏది?

పదేండ్లుగా నిర్వహించని కాగ్

- వెల్లువెత్తుతున్న పలు ప్రశ్నలు

న్యూఢిల్లీ : భారత్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) అమలుకు సంబంధించి 2013 నుంచి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) యూనియన్ స్థాయి పనితీరు ఆడిట్‌ను నిర్వహించలేదు. దీంతో పదేండ్లుగా ఆడిట్ జరపకపోవటంపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఇదంతా జరిగిందా? అనే అనుమానాలు పలువైపుల నుంచి వినిపిస్తున్నాయి.

కాగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం.. చట్టం అమలు పనితీరు ఆడిట్ చివరిగా 2013లో నిర్వహించబడింది. ఈ పథకాన్ని జాతీయ స్థాయిలో కాగ్ ఆడిట్ కోసం 2016లో తీసుకున్నది. కానీ ఇది పనితీరు ఆడిట్‌గా కాకుండా సోషల్ ఆడిట్ యూనిట్‌లను పరిశీలించడానికి మాత్రమే కావటం గమనార్హం.

2013 నివేదిక సమగ్రంగా, దేశవ్యాప్తంగా ఎంజీఎన్ఆర్‌జీఏ అమలును కవర్ చేసినప్పటికీ.. ఆ తర్వాత పథకం యొక్క సామాజిక ప్రభావాన్ని కవర్ చేయడానికి ఒక ప్రణాళిక ఉన్నదనీ, ఇది 2016 నివేదికలో ఉన్నదని వెల్లడైంది. అయితే, ఆ తర్వాత ఉపాధి హామీ పథకం గురించి ఎటువంటి వివరణాత్మక నివేదికా లేకపోవటం గమనార్హం. ప్రధానంగా ప్రతి స్కీమ్ పనితీరు ఆడిట్ ప్రతి ఐదేండ్ల తర్వాత జరుగుతుందని కొందరు అధికారులు చెప్తున్నారు. "ప్రతి సంవత్సరం ఆడిట్ కోసం 7-8 పథకాలు కేటాయించబడతాయి. ప్రభుత్వం నుంచి అభ్యర్థన లేదా కాగ్ ప్రత్యేకంగా ఒకదాని గురించి అభ్యర్థన లేకపోతే, సాధారణ కోర్సులో పదేండ్లలో పనితీరు ఆడిట్ కోసం మళ్లీ ఒక పథకం రావచ్చు" అని ఈ విషయంపై తెలిసిన కొందరు అధికారులు అన్నారు. అయితే, ఈ విషయంలో కాగ్ కార్యాలయం నుంచి స్పందన రావాల్సి ఉన్నది.

కాగ్ ఆడిట్ నివేదికలు ఎందుకు ముఖ్యం?

2జీ స్పెక్ట్రమ్, బొగ్గు బ్లాకుల కేటాయింపులలో ఆరోపించిన కుంభకోణాల ఆరోపణలపై యూపీఏ ప్రభుత్వం విమర్శలకు గురైనప్పటి నుంచి కాగ్ నివేదికలు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉంటున్నాయి. ఆగస్టులో ముగిసిన పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అనేక కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల పనితీరులో అవినీతి, అక్రమాలను బహిర్గతం చేసే పన్నెండు నివేదికలను కాగ్ సమర్పించింది.

కాగా, కాగ్ కార్యాలయం ముగ్గురు అధికారులను బదిలీ చేసిన తర్వాత(వారిలో కొందరు నివేదికలపై పనిచేశారు) తీవ్ర విమర్శలు వచ్చాయి. ప్రతిపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వం "బెదిరింపు" చర్య అని ఆరోపించాయి. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్, ఆయుష్మాన్ భారత్‌లో జరిగిన అవినీతిని బయటపెట్టిన ఆడిట్ నివేదికలను అధికారులు పరిశీలించారు.

ఆయుష్మాన్ భారత్ నివేదిక ఆడిట్‌ను ప్రారంభించిన మూడో అధికారిని కూడా బదిలీ చేశారు. ఆడిటింగ్‌కు కీలకమైన ఫీల్డ్ ఆడిట్ పనిని నిలిపివేయడానికి కాగ్ నుంచి "మౌఖిక ఆదేశాలు" జారీ అయ్యాయని 'ది వైర్' ఇప్పటికే వెల్లడించిన విషయం విదితమే.

'ఉపాధి'పై కేంద్రం చిన్నచూపు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖాతాలను ఆడిట్ చేసే బాధ్యతను కాగ్ కలిగి ఉంటుంది. కాగ్ పనితీరు ఆడిట్‌లు ఒక కార్యాచరణ, కార్యక్రమం, సంస్థ ఆర్థికంగా, సమర్థవంతంగా, ప్రభావవంతంగా ఎంత వరకు పనిచేస్తుందో పరిశీలిస్తుంది. అయితే, ఎంజీఎన్ఆర్ఈజీఏ లో కాగ్ పనితీరు ఆడిట్ నిర్వహించకపోవటం పలు అనుమానాలకు తావిస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు. ఒకపక్క, కేంద్ర బడ్జెట్‌లో మోడీ సర్కారు ఈ పథకానికి నిధుల్లో కోతలు విధిస్తుండటం, పథకంపై చిన్న చూపు చూడటం.. మరోపక్క, కాగ్ పనితీరు ఆడిట్ జరగకపోవటం ఆందోళనకరమైన విషయమని చెప్తున్నారు. కేంద్రం 2023 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.60,000 కోట్లు కేటాయించింది. 2022-23 సవరించిన అంచనాలతో పోలిస్తే ఎంజీఎన్ఆర్ ఈజీఏకు కేటాయింపులు 33 శాతం తగ్గటం గమనార్హం.

ఢిల్లీకి నీళ్ల లొల్లి

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య జరిగిన నీళ్ల పంచాయతీ ఢిల్లీకి చేరింది. కృష్ణా జలాల పంచాయితీపై ఏపీ, తెలంగాణ అధికారులతో శనివారం ఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నేతృత్వంలో ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణా జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య ఉద్రిక్తతల తగ్గింపు. నాగార్జునసాగర్ డ్యాం, శ్రీశైలం డ్యాం నిర్వహణ బదిలీ అంశంపై చర్చ, కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అంశాలు మొదలైనవి ఎజెండాగా సమావేశం జరిగింది. దాదాపు గంట పాటు జరిగిన ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

అయితే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సమావేశానికి హాజరు కాలేననీ, ఈ నెల 5కు సమావేశాన్ని మార్చాలని కోరారు. అందువల్ల ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6న వీడియో సమావేశం నిర్వహించి అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కార్యదర్శి ముఖర్జీ అన్నారు. అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయమనం పాటించాలని సూచించారు. అదే విధంగా నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై ఈ నెల 4న (సోమవారం) కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కెఆర్ఎంబి చైర్మన్ శివనందన్‌కు జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సూచించారు.

విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా వ్యవహరించడం, రాష్ట్ర తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని కారణంగానే ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు.

సాగర్ జల వివాదాన్ని తక్షణమే పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఎన్నికల బిజీలో ఉన్న సమయంలో ఉన్నట్టుండి వివాదం తలెత్తిందని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్యతను నెలకొల్పి సానుకూలంగా సమస్యను పరిష్కరించవలసిన కేంద్రం ఆ పాత్ర పోషించలేదని తెలిపారు. ఇప్పటికైనా రంగంలోకి దిగిన కేంద్రం వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని బాధ్యతాయుతంగా ఆ వివాదాన్ని పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

మెక్సికన్ మహిళపై అఘాయిత్యం.. డీజే అరెస్ట్

తన పైన తరుచూ లైగిక దాడికి పాల్పడుతున్నాడని ఓ విదేశీ మహిళ ఓ డీజే పైన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన ముంబై లో చోటు చేసుకుంది. వివారాలోకి వెళ్తే.. మెక్సికోకి చెందిన ఓ మహిళకు (31) 2017లో సోషల్ మీడియా ద్వారా" స్లిక్ ఎంటర్‌టైన్‌మెంట్" వ్యవస్థాపకుడు అలానే డైరెక్టర్ అయినటువంటి పాండేతో పరిచయం అయ్యింది. ఈ నేపథ్యంలో మోడల్ కావాలనే ఉద్దేశంతో మెక్సికో నుండి ఇండియాకి వచ్చింది మహిళ. కాగా పాండే 2019 జూలైలో బాంద్రా లోని తన ఇంటిలో మొదటిసారిగా ఆమె పైన లైగిక దాడికి పాల్పడ్డాడని.. తరువాత పదేపదే తన పైన లైగిక దాడికి పాల్పడుతున్నట్లు తెలిపింది. కాగా అతనికి 2020 లో మరో మహిళతో వివాహం జరిగిందని.. అయిన తనకు అసభ్యకర సందేశాలను పంపిస్తూ.. లైగికంగా వేధిస్తున్నాడని.. అతను చెప్పిన దానికి నిరాకరిస్తే అసైన్‌మెంట్ నుంచి గెంటేస్తానని బెదిరించి నిందితుడు తనపై బలవంతం చేశాడని.. అలానే అతను తన కొన్ని సన్నిహిత చిత్రాల ద్వారా ఆమెను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని.. కాగా ప్రస్తుతం తాను వేరే వ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నానని తెలిపింది.. ఈ నేపథ్యంలో అతను ఆమెను చంపేస్తానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. కాగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బాంద్రా పోలీసులు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేశారు.

భారత్‌లో కొత్తగా 88 కరోనా కేసులు..

న్యూఢిల్లీ: 2020ని ప్రపంచం ఎప్పటికీ మరవదు. అనూహ్యంగా మనమధ్యకు వచ్చిన ఈ వైరస్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఈ వైరస్ పుట్టుక, మనుగడ తెలుసుకునేలోపే లక్షల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. వ్యాక్సినేషన్లు రావడంతో కరోనా నుంచి ఉపశమనం లభించింది. క్రమంలో కరోనా తగ్గుముఖం పట్టింది. కానీ పూర్తిగా మాత్రం పోలేదు. ఇంకా మహమ్మారి మన మధ్యే ఉంది. రీసెంట్‌గా మరోసారి ఈ మహమ్మారి మరోసారి బయటకు వచ్చింది. యూకేలో మార్పు పొంది కొత్త వెరియంట్‌తో విజఈంభించేసుందుకు రెడీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా భారత్‌తో కొత్తగా 88 కరోనా కేసులు వెలుగుచూసినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాదు సూమారు 400 మంది ఈ వైరస్‌కు చికిత్స పొందుతున్నట్టు తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్య శాఖ తన వెబ్‌సైట్‌లో కరోనా కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. దీని ప్రకారం.. గతంలో ఈ మహమ్మారి కారణంగా 5,33,300మంది ప్రాణాలు కోల్పోగా.. కరోనా సోకిన వారి సంఖ్య 4,50,02,103గా ఉన్నట్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా కరోనా నుంచి కోలుకున్న వారి శాతం 98.81 కాగా, మరణాల రేటు 1.19 శాతం ఉన్నట్టు చెప్పింది. అలాగే ఇప్పటివరకు దేశంలో 220.67 కోట్లకు పైగా జనాలకు కోవిడ్ -19 వ్యాక్సిన్‌లు అందించినట్టు తెలిపింది. అయితే ఇటీవల కరోనా పాజిటివ్‌లో సిమ్లా ఇందిరా గాంధీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఓ మహిళ మృత్యువాత పడ్డంటు పేర్కొంది.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి: మాయావతి

లక్నో: దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి డిమాండ్ చేశారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ఆమె ఈ డిమాండ్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ఈ మీటింగ్‌ను నిర్వహించారు. కుల గణన కోసం దేశంలోని అన్ని దిక్కుల నుంచి డిమాండ్ వస్తున్నట్లు ఆమె తెలిపారు. కుల గణన డిమాండ్‌తో బీజేపీ నిద్రలేని రాత్రులు గడుపుతోందని విమర్శించారు. జాతీయ స్థాయిలో సరైన పద్ధతిలో కుల గణన చేపట్టాలని, ప్రజలకు అందాల్సిన హక్కుల్ని అందేలా చూడాలని మాయావతి డిమాండ్ చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 4వ తేదీన ప్రారంభంకానున్నాయి. డిసెంబర్ 22వ తేదీ వరకు 15 సిట్టింగ్స్ ఉంటాయి.

ఎడతెగని పంచాయితీ

(మొదటిపేజీ తరువాయి)

అనేక సమస్యలకు తోడు, కొత్త సమస్యలకు ఆస్కారమిస్తున్నది. అధికారాల వికేంద్రీకరణ చేయకుండా, కేంద్రీకృతం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను ఒక్కొక్కటిగా లాక్కుటున్న కేంద్రం, ఇప్పుడు జలవివాదాల విషయంలోనూ అదే పనిచేస్తోంది. నాగార్జునసాగర్ డ్యాం విషయంలో ఏపీ చేసిన దుందుడుకు వైఖరిపై ఆశించినస్థాయిలో స్పందించలేదు. కుడి కాలువ ద్వారా డ్యాం నుంచి నీటి విడుదల చేసుకుంటున్నా, ఇప్పటికీ సమస్యను సీరియెస్‌గా తీసుకోకపోవడం గమనార్హం. పైగా సాగర్ డ్యాంపై తెలంగాణకు ఉన్న అధికారాన్ని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) ద్వారా తను దఖలు పరుచుకుంది. నవంబరు 30న తెలంగాణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఏపీ చేసిన దుస్సాహసాన్ని తీవ్రంగా పరిగణించలేదు. శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నా, ఏపీకి నీటిని వాడుకోవడానికి అవకాశమిచ్చిందనే విమర్శలు వస్తున్నాయి. కాగా సాగునీటి శాఖ తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి మురళీధర్ మరోసారి ఏపీపై కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. బలవంతంగా పోలీసుల ద్వారా సాగర్ డ్యాంను ఆక్రమించి అక్రమంగా నీటిని తరలించడాన్ని తప్పుబడుతూ ఘాటుగా లేఖ రాశారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాలు పంచాయితీ పెట్టుకుంటుంటే, కేంద్రం మాత్రం కోతి పరిష్కారం చేసేందుకు ఉబలాటపడుతున్నది. జలవివాదాలను పరిష్కరించడానికి పునర్విభజన చట్టం, సాగునీటి చట్టాలు, ట్రిబ్యునళ్లు ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అత్యున్నతస్థాయి కమిటీ అయిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాలే నిర్వహించడం లేదు. ఈ కమిటీ ఏర్పడిన తర్వాత రెండు, మూడు సార్లే మీటింగ్‌లు పెట్టింది. అటు కేంద్ర మంత్రికి తీరికలేకపోవడం, ఇటు ఇరు రాష్ట్రాల సీఎంలకు షెడ్యూళ్లు బీజీగా ఉండటంతో కృష్ణా జలాల సమస్య చిలికి చిలికి గాలివానగా మారింది. పరిష్కారం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నది. కృష్ణా జలాల విషయమై ఏపీ వేసిన పిటిషన్‌ను ఇటీవల బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆ సర్కారు సుప్రంకోర్టును ఆశ్రయించింది. అంతకుముందు తెలంగాణ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను మాత్రం సుప్రీంకోర్టులో కేంద్రం ఉపసంహరింప చేసింది. దీంతో ఏపీ సర్కారుకు అలుసు ఇచ్చినట్టయింది. ఎలాంటి ఉత్తరం రాయకుండా, ఇండెంట్ పెట్టకుండా డిసెంబరు, జనవరిలో విడుదల చేయాల్సిన కృష్ణా జలాలను పోలీస్ బలప్రయోగం ద్వారా ఏపీ సీఎం జగన్ నాయకత్వంలో విడుదల చేసుకున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనికి తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజన్‌కుమార్, సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. అంతేగాక సాగునీటిపారుదల శాఖ కార్యదర్శి స్మీతాసభర్వాల్‌ను సాగర్‌డ్యాంను సందర్శించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అర్ధరాత్రి తర్వాత ఏపీ చేసిన చట్టవిరుద్ధమైన చర్యలపై పోలీసులు, కేఆర్ఎంబీకి సాగునీటి శాఖ ఫిర్యాదు సైతం చేసింది. ఈనేపథ్యంలో ఆలస్యంగా కేంద్ర జలశక్తి శాఖ నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల డ్యాంలను కేఆర్ఎంబీ పరిధిలోకి తెచ్చి కేంద్ర బలగాల భద్రత పరిధిలోకి తెచ్చింది. సాగర్ డ్యాం నిర్వహణ ఇంకా తెలంగాణ అధికారుల ఆధీనంలోకి రాలేదు. దీంతో సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా ఉంది. ఇదిలావుండగా సాగర్ డ్యాంపైకి ఇరు రాష్ట్రాల పోలీసుల రాకతో ఉద్రిక్తలు పెరగడం వెనుక, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల రాజకీయ ప్రయోజనాలు దాగున్నాయనే విమర్శలు సాగునీటిరంగ నిపుణుల నుంచి వస్తున్నాయి. ఈనెల ఆరున జరిగే సమావేశంలో సమస్యకు ఎలాంటి పరిష్కారాలు కనుగొంటారో వేచిచూడాల్సిందే.

న్యాయం కోసం

- టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో 500 రోజులుగా యువత ఆందోళన
- యోగి సర్కారుపై ఆగ్రహం

లక్నో : యూపీలో టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌పై అక్కడి యువత ఎడతెగని పోరాటం చేస్తున్నది. న్యాయం కోసం చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నారు. 500 రోజులకుపైగా వారు ఆందోళనలు చేస్తున్నారు. యూపీలో అసిస్టెంట్ టీచర్లు, ఇతర 69,000 టీచర్‌లో నియామకాలతో పాటు వివిధ రిక్రూట్‌మెంట్లలో జరిగిన కుంభకోణం లో న్యాయం చేయాలని యువత ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీకి తమ సందేశాన్ని తెలియజేయడానికి సోషల్ మీడియాలో వీరి తరఫున ప్రచారం జరుగుతున్నది. చర్యలు తీసుకోవటంలో విఫలమైన యోగి సర్కారు తీరు పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తి కానున్నది. ఇటు యూపీలో ముఖ్యమంత్రిగా యోగి రెండో సారి అధికారంలో ఉన్నారు. అయినప్పటికీ, ఉద్యోగాలు వంటి వాగ్దానాల జాబితా కేవలం మాటలకు మాత్రమే పరిమితమైందని అక్కడి యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి యువత, నాయకుల మాటలు నిజమని నమ్మి, కోచింగ్ కోసం డబ్బు ఖర్చు పెడుతున్నారనీ, ఇంటికి దూరంగా ఉంటూ, వయస్సు మీద పడిపోతుంటే నిరాశ, నిస్పృహలతో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళనకారు లు అంటున్నారు. రాష్ట్రంలోని బీజేపీ సర్కారు మాత్రం ఇప్పటివరకు తమకు ఇచ్చిన హామీలలో 1 శాతం కూడా నెరవేర్చలేదని వాపోతున్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్ రిక్రూట్‌మెంట్, ఎల్టీలు, పోలీసు శాఖలో దాదాపు 6 లక్షల ఖాళీ పోస్టులను పునరుద్ధరించాలని గత కొన్నేండ్లుగా యువమంచ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది. కానీ, ఇక్కడి ప్రభుత్వం మాత్రం వారి డిమాండ్లను పట్టించు కోవడం లేదు. మరోసారి, లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మూడు రోజుల ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు యోగి సర్కారు పిలవటంతో.. తమ అభిప్రాయాలను సభలో లేవనెత్తవచ్చనే ఆశ యువతలో తలెత్తింది.

తన డిమాండ్లను అసెంబ్లీకి తెలియజేయడానికి యువ మంచ్ రాష్ట్ర కార్యవర్గం సామాజిక మాధ్యమాల ద్వారా ఉపాధి సమస్య మీద ఉద్యమించాలనీ, డిసెంబరు మొదటి వారంలో ఉద్యమానికి దిగాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉద్యోగాల విషయమై యువమంచ్ సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభించగా.. అందులో ఖాళీగా ఉన్న 6 లక్షల పోస్టుల భర్తీకి ఎన్నికల హామీని అమలు చేస్తామని అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సంయుక్త యువమోర్చా కేంద్ర బృందం సభ్యుడు, యువమంచ్ కన్వీనర్ రాజేష్ సచన్ మాట్లాడుతూ.. 6 లక్షల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని, పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల హామీపై ప్రభుత్వం సీరియస్‌గా లేదని అన్నారు. గౌరవప్రదమైన ఉపాధి కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగ బాధ్యతనీ, ఉద్యోగ హక్కుల కోసం శాంతియుతంగా గళం విప్పడం యువత ప్రజాస్వామిక హక్కు అనీ, అయితే ప్రభుత్వం శాంతి యుత ఉద్యమాలను అణిచి వేసేందుకు పూనుకున్నదని తెలిపారు. 69 వేల టీచర్ రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్ స్కామ్‌లో బాధితులైన అభ్యర్థులకు సత్వర న్యాయం చేయాలని సీపీఐ (ఎంఎల్) విజ్ఞప్తి చేసింది. రిజర్వేషన్ స్కామ్ బాధితులు గత కొన్ని నెలలుగా లక్నోలోని ఎకో గార్డెన్‌లో నిరసనలు చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో వారు ఎకో గార్డెన్ గేట్ వద్దకు వచ్చారు. ఈ అభ్యర్థులకు సీపీఐ (ఎంఎల్) మద్దతుగా నిలిచింది. ప్రభుత్వం తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు అభ్యర్థులపై నిందలు వేస్తున్నదని ఆరోపించింది. బీజేపీ ప్రభుత్వం ఎస్సీ-ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయాలనుకుంటున్నదని ఆరోపించింది. లక్నోలోని ఎకో గార్డెన్‌లో 526 రోజులకు పైగా కొనసాగుతున్న ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న విజయ్ కుమార్ మాట్లాడుతూ.. "69,000 టీచర్ రిక్రూట్‌మెంట్‌లకు మేమంతా అభ్యర్థులం. మా నిరసన 526 రోజులకు పైగా సాగుతున్నది. మేము ఎకో గార్డెన్‌లో ఆందోళన చేయవలసి వచ్చింది. మా ఏకైక డిమాండ్ జాతీయ వెనుకబడిన కమిషన్‌ను ప్రభుత్వం వినాలనేది. 2021, ఏప్రిల్‌లో కమిషన్ నివేదిక.. 69,000 మంది టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్ స్కామ్ జరిగిందని అంగీకరించింది. యూపీ ప్రభుత్వానికి లేఖ పంపింది. స్కాంలో ప్రభావితమైన అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తన లేఖలో పేర్కొన్నది" అని తెలిపారు.

భారత సంతతి వ్యక్తి హత్యకు
ఖలిస్తాన్ తీవ్రవాదుల కుట్ర.. ముగ్గురికి శిక్ష విధింపు..

న్యూయార్క్: ఇటీవల కాలంలో ఖలిస్తానీ వేర్పాటువాద నేతలు యాక్టివ్ అవుతున్నారు. ముఖ్యంగా కెనడా, యూఎస్, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో వారి కార్యకలాపాలు పెరిగాయి. భారత వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారు. ఇదే కాకుండా ఖలిస్తానీ భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని హతమర్చాడానికి ప్రయత్నించడంతో పాటు భయాందోళనకు గురిచేస్తున్నారు. కెనడాలో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత అక్కడ హిందువులను టార్గెట్ చేసుకుంటూ గురుపత్వంత్ సింగ్ పన్నూ అనే ఖలిస్తాన్ ఉగ్రవాది బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇదిలా ఉంటే ఖలిస్తాన్ భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడనే కోపంతో న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో రేడియో హెూస్ట్ హర్నెక్ సింగ్‌పై ముగ్గురు ఖలిస్తాన్ తీవ్రవాదులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ కేసులో ముగ్గురికి శిక్ష పడింది. 27 ఏళ్ల సర్వజీత్ సిద్దూ హత్యాయత్నానికి పాల్పడ్డాడని, 44 ఏళ్ల సుఖ్‌ప్రీత్ సింగ్ దీనికి సహకరించాడని, మూడో వ్యక్తి అక్లాండ్ నివాసి అని ది ఆస్ట్రేలియన్ టుడే నివేదించింది. ఈ కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి మార్క్ వూల్‌ఫోర్డ్ సమాజ రక్షణ, మతపరమైన మతోన్మాదానికి వ్యతిరేకంగా బలమైన చర్యల అవసరాన్ని నొక్కి చెప్పారు. డిసెంబర్ 23,2020న హర్నెక్ సింగ్‌ను అతని ఇంటిబయట ఖలిస్తానీ తీవ్రవాదులు దాడికి పాల్పడ్డారు. 40 కంటే ఎక్కువ సార్లు కత్తితో పొడిచారు. ఈ ఘటనలో 350 కంటే ఎక్కువ కట్లు పడటంతో పాటు అతనికి అనేక సర్జరీలు చేయడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. హర్నెక్ సింగ్‌ని హత్య చేయడానికి ఖలిస్తానీ భావజాలం ఉన్న వ్యక్తులు మూడు కార్ల నిండా వ్యక్తులు అతడిని అనుసరించారు. ప్రమాదాన్ని గమనించి కార్ డోర్లు మూసేసి, గట్టిగా కార్ హారన్ కొట్టడంతో ఇరుగుపొరుగు వారు ఈ దాడిని చూడగలిగారు. ప్రముఖ కివీస్ రేడియో హెూస్ట్‌గా ఉన్న హర్నెక్ సింగ్ ఖలిస్తాన్‌కి వ్యతిరేకంగా గళం విప్పినందుకు ఈ దాడి జరిగింది.

ఈ దాడికి పాల్పడిన వ్యక్తుల్లో 48 ప్రధాన సూత్రధారికి 13.5 ఏళ్ల శిక్ష విధించబడింది. సర్వజీత్ సిద్దూకి 9.5 ఏళ్లు జైలు శిక్ష, సుఖ్‌ప్రీత్ సింగ్‌కి 6 నెలల గహ నిర్బంధం విధించబడింది. మరో ఇద్దరు వ్యక్తులు జగరాజ్ సింగ్, గుర్బిందర్ సింగ్‌కి వ్యతిరేకంగా సాక్ష్యాలు లేకపోవడంతో నిర్దోషులుగా విడుదలయ్యారు. మరో ఇద్దరు జోబన్ ప్రీత్ సింగ్, హర్దీప్ సింగ్‌కి ఈ హత్యయత్నంలో ప్రమేయం ఉండటంతో వచ్చే ఏడాది ప్రారంభంలో శిక్